**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 194 | శుక్రవారం, ఫిబ్రవరి 14, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

### స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం



తంజావూరుః: దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై..

2లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



- కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం
- కేంద్ర హెూంశాఖ నోటిఫికేషన్
- ఇటీవల సీఎం బీరేన్ రాజీనామా
- తదుపరి సీఎం అభ్యర్థి ఎంపికపై బీజేపీలో కుదరని ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో

2లో



# వల్లభనేని వంశీ అరెస్టు..

### 14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్

### వంశీని ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

2లో

- హైదరాబాద్ రాయదుర్గంలోని తన నివాసంలో అదుపులోకి..
- రోడ్డు మార్గంలో విజయవాడ తరలింపు
- పటమట పోలీసుస్టేషన్ వద్ద పోలీసుల హైడ్రామా
- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుడు సత్యవర్థన్‌ను కిడ్నాప్ చేసి, దాడిచేశారనే ఆరోపణలు
- బీఎన్ఎస్ క్లాజ్ 140 (1), 308, 351 (3) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు
- వైద్య పరీక్షలకు ప్రభుత్వాస్పత్రికి తరలింపు
- అర్ధరాత్రి కోర్టులో హాజరుపర్చిన పోలీసులు.. 2 గంటల వరకూ కొనసాగిన వాదనలు

కోనేరు సెంటర్ (మచిలీపట్నం): కృష్ణాజిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు గురువారం ఉదయం హైదరాబాద్‌లో నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేశారు. ఉదయం ఏడు గంటలకు అయన్ను అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలించారు. రెండేళ్ల క్రితం గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్, దాడి చేశారనే ఆరోపణలతో పోలీసులు ఆయనపై బీఎన్ఎస్ క్లాజ్ 140 (1), 308, 351 (3) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. అంతకుముందు.. ఉన్నతాధికారుల

## బెల్టు పట్ల పై అధికారుల ఆదేశాలు కఠినం!

## కిందిస్థాయి అధికారులు నెల మామూళ్ల బేరం!





**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు అరికట్టడంలో విఫలమైన పోలీసులు!**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**ఫిబ్రవరి 13 జన సముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రభుత్వ శాఖల అధికారులు బెఖాతరు చేసి అదుపు చేయడంలో దిగజారుస్తున్నట్లు తెలుస్తుంది.... అన్నమయ్య జిల్లాలో బెల్ట్ షాపులు అదుపు కోసం జిల్లా ఎస్పీ కిందిస్థాయి పోలీస్ అధికారులకు కఠినమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే అటు సారా పోలీసులు ఇటు సివిల్ పోలీసులు మద్యం షాపులను,బెల్ట్ షాపులను వాటాలు పంచుకుని నెల మామూళ్ల భేరసారాలు పెట్టి వారికి అండగా నిలిచి అక్రమ మద్యం విక్రయాలకి సహకరిస్తున్నట్లు తెలుస్తుంది... ఈ వ్యవహారం ఈ రెండు పోలీసుల శాఖల మధ్య మంచి సమన్వయంతోనే రైల్వే కోడూరు నియోజకవర్గం లో విచ్చలవిడిగా, పై అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి నెల మామూళ్ల వసూళ్ల మత్తులో జోగుతున్నట్లు తెలుస్తుంది... రైల్వేకోడూరు నియోజకవర్గంలో సుమారు 19 మద్యం షాపులు ప్రభుత్వ నిబంధనల మేరకు

2లో

## 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

- అధినేత అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- పార్టీ రజతోత్సవాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై చర్చించనున్న నేతలు
- పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్న మాజీ సీఎం

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సుదీర్ఘ విరామం తర్వాత ఈ నెల 19న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు రానున్నారు. పార్టీ ఆవిర్భవించి ఈ ఏడాది ఏప్రిల్‌కు 25 ఏళ్లు కానుంది.



2లో



2లో

## టీడీపీలో చేరిన మాజీ మంత్రి ఆళ్లనాని

సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి ఆళ్లనాని

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు.



## పార్లమెంట్ ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు..

- నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
- విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా
- వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం
- గందరగోళం మధ్య సభ వాయిదా

# టీడీపీలో చేరిన మాజీ మంత్రి ఆళ్లనాని

(మొదటి పేజీ తరువాయి)

**ఉండవల్లి ప్రతినిధి:** మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి ఆళ్ల నానిని సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ నేత సుజయ్ కృష్ణ రంగారావు, పాల్గొన్నారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం గురువారం రాష్ట్రపతి పాలన విధించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 9న సీఎం బీరేన్ సింగ్ రాజీనామా సమర్పించటం, ఆ వెంటనే గవర్నర్ నివేదిక రాష్ట్రపతికి చేరటం వెంట వెంటనే జరిగిపోయాయి. 'మణిపూర్ గవర్నర్ అందజేసిన నివేదికతోపాటు ఇతర నివేదికల సమాచారం పరిశీలించాక, అక్కడ రాజ్యాంగబద్ధ పాలన కొనసాగించే పరిస్థితి లేదనే నిర్ధారణకు వచ్చాం. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అధికారాలు ఉపయోగించి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో మణిపూర్ శాసనసభ సుప్త చేతనావస్థలో వెళ్తున్నట్టు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై విపక్ష కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ స్పందిస్తూ, 'రాష్ట్రంలో సామాజిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయిన తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయాక, 60వేల మంది నిరాశ్రయులయ్యాక రాష్ట్రపతి పాలన విధించారు' అని ఆయన విమర్శించారు. కాగా, రాష్ట్ర శాసనసభ రద్దు కాలేదని, పరిస్థితులు మెరుగుపడ్డాక రాష్ట్రపతి పాలన ఎత్తేస్తారని మణిపూర్ బీజేపీ చీఫ్ ఏ శారద అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత శాసనసభ కాలపరిమితి 2027తో ముగియనున్నది. ఇక్కడ గత 21 నెలలుగా కొనసాగుతున్న అల్లర్లు, హింస కారణంగా దాదాపు 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సీఎం పదవికి బీరేన్‌సింగ్ రాజీనామా చేశాక, సీఎం అభ్యర్థిని ఎంపిక చేయటంలో అధికార బీజేపీ విఫలమైంది. పార్టీ ఎమ్మెల్యేలతో ఇంచార్జ్ సంబిత్ పాత్ర పలు దఫాలుగా చర్చలు జరిపినా.. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం రాలేదని తెలిసింది.

# తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్తంభానికి మొక్కారు పవన్ కల్యాణ్.. ఇక, స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు పవన్.. ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.. స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..

# పార్లమెంట్ ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ : లోక్ సభ ముందుకు ఆదాయపు పన్ను కొత్త బిల్లు వచ్చింది. ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే క్రమంలో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దాంతో లోక్‌సభ మార్చి 10 వరకూ వాయిదా పడింది. ఈ ఆదాయపు పన్ను కొత్త బిల్లు సెలక్ట్ కమిటీ పరిశీలన కోసం పంపనున్నారు.కొత్త బిల్లులో ట్యాక్స్ ఇయర్ అనే పదాన్ని తీసుకొచ్చారు. టాక్స్ ఇయర్ అనేది నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను ప్రయోజనాల కోసం పరిగణించే 12 నెలల వ్యవధి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ప్రకారం ట్యాక్స్ ఇయర్ గతంలోలాగే ఏప్రిల్ 1న ప్రారంభమై మరుసటి ఏడాది మార్చి 31న ముగుస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టంలో ఉపయోగించిన 'ప్రివియస్ ఇయర్', 'అసెస్‌మెంట్ ఇయర్(మదింపు సంవత్సరం)' స్థానంలో ఈ ట్యాక్స్ ఇయర్‌ను వాడనున్నారు. స్థిరమైన ట్యాక్స్ ఇయర్‌ను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా పన్ను చెల్లింపుదారులు ఆదాయాన్ని నివేదించడానికి, పన్నులు చెల్లించడానికి నిర్దిష్ట వ్యవధిని కలిగి ఉంటారు. ఇది విభిన్న ఆర్థిక సంవత్సరాలకు వేర్వేరు అసెస్‌మెంట్ ఇయర్(మదింపు సంవత్సరం-వచ్చే ఆర్థిక సంవత్సరం)లను కలిగి ఉండటం వల్ల తలెత్తే గందరగోళాన్ని తొలగిస్తుంది.పన్ను చెల్లింపుదారులు తమ బాధ్యతలను అర్థం చేసుకోవడానికి సులభమైన, స్పష్టమైన భాషను ఉపయోగించాలని కొత్త బిల్లు లక్ష్యంగా పెట్టుకుంది. ఏళ్ల తరబడి పేరుకుపోయిన కాలం చెల్లిన నిబంధనలు, వివరణలను తొలగించాలని నిర్ణయించారు.పన్ను విధానాలకు సంబంధించి స్పష్టమైన నిర్వచనాలు, క్రమబద్ధమైన విధానాలతో కొత్త పన్ను చట్టాలు వివాదాలు, లిటిగేషన్లను తగ్గిస్తాయని భావిస్తున్నారు. దీనివల్ల మరింత పన్ను వసూలుకు వీలవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పన్నుకు సంబంధించి వివాదాలు తగ్గడం వల్ల న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుందని చెబుతున్నారు. తరచూ శాసన పరమైన సవరణలు అవసరం లేకుండా పన్ను పథకాలను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ)కి ఎక్కువ అధికారాన్ని ఈ బిల్లు కల్పిస్తుంది.

# ఆంధ్ర రాష్ట్ర గౌరవ రత్న అవార్డు అందుకున్న ముప్పాళ్ళ శంకరరాజు!

**విశ్వ మానవధికార పరిషత్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమస్త తరపున.. "అన్నమయ్య జిల్లా బెస్ట్ రిపోర్టర్ గా".. గౌరవపదంగా ఇవ్వడం.!**

**జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్.. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, ఉన్నది ఉన్నట్లుగా రాయడం.. గుర్తించి బెస్ట్ రిపోర్టర్ గా ఇవ్వడం!**




అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ ఫిబ్రవరి 13 జన సముద్రం న్యూస్ : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు లో జరిగిన విశ్వ మానవధికార పరిషత్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీన రైల్వే కోడూరు లో జరిగిన11.వ ఫౌండేషన్ డే.. మరియు 9 వ అవార్డు ప్రోగ్రాంలో సంస్థ స్థాపకులు డాక్టర్ ఎం ఆర్ అన్సారి మరియు నేషనల్ యాక్టింగ్ ప్రెసిడెంట్ ఎం అన్వర్ల్ హక్ గార్ల చేతులమీదుగా రెండవసారి ఆంధ్ర రాష్ట్ర గౌరవ రత్న అవార్డును అందుకున్న ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్... అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు , మాజీ సర్పంచ్ పుష్పలత, హేమ రాజు, పోతురాజు నవీన్, మరియు పెద్దలు పాల్గొనడం జరిగినది.. వీరు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేయడం సమస్యల్లో మునుగు తేలుతున్న వ్యక్తులను ఓదార్చి మనకు తెలిసినటువంటి మంచి విషయాలు వాళ్లకు వివరించడం.. వారికి వెన్నంటూ ఉండి సహాయం చేయడం, ఏ సమస్య వచ్చినా విశ్వ మానవాధికార పరిషత్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కి ఫోన్ చేస్తే వారికి మేము దగ్గరుండి చాలా వరకు వాళ్ల సమస్యలు తీర్చగలుగుతాము అంటూ చెప్పుకొచ్చారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చెందినటువంటి లాయర్లు, డాక్టర్స్ మరియు రాజకీయ నాయకులు అన్ని జిల్లాల నుంచి హాజరు కావడం జరిగినది.. దాదాపుగా 200 మంది పైబడి రావడం జరిగిందని హ్యూమన్ రైట్స్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ చెప్పుకొచ్చారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. "జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ ముప్పాల శంకర్ రాజు".. నీ ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగినది... కార్యక్రమానికి పాల్గొన్న వారు హాజీ సయ్యద్ లాయక్, ( మహారాష్ట్ర) తాలిబ్ రఫీక్ బేగ్, వై కె నారాయణ్‌పుర్కర్, అభిజీత్ పవార్, డా. ప్రశాంత్ నీమ్కర్ (తెలంగాణ), మౌలానా అబ్దుల్ సమద్ (నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్), సయ్యద్ సలావుద్దీన్ (కడప), సయ్యద్ మెహతాజ్ బేగం, అంకిపల్లె శివ కుమార్, షేక్ మహమ్మద్ అజీమ్ షేక్, అక్రమ్ అమీన్, షేక్ మహమ్మద్ షాహిద్, వి. విష్ణు కాంత్.. మరియు రైల్వే కోడూరు లోని ఐదు మండలాల్లో ఉన్నటువంటి హ్యూమన్ రైట్స్ వారు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది ఈ కార్యక్రమము జరిపించిన షేక్ మస్తాన్ సాహెబ్ కి శుభాకాంక్షలు తెలపడం జరిగినది..

# వల్లభనేని వంశీ అరెస్టు

ఆదేశాలతో ఏడీసీపీ రామకృష్ణ తన బృందంతో హుటాహుటిన హైదరాబాద్ చేరుకుని వంశీ కోసం గాలింపు చేపట్టారు. రాయదుర్గం మైహోం భుజాలోని తన ఇంట్లో ఉన్నట్లు తెలుసుకుని అక్కడకెళ్లి వంశీకి బీఎన్ఎస్ 47 (1) నోటీసును అందించి ఉన్నపళంగా అరెస్టు చేశారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో మధ్యాహ్నం విజయువాడకు తీసుకొచ్చారు. కొద్దిసేపు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఉంచి, అనంతరం కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ కేసు విచారణ అధికారిగా వ్యవహరిస్తున్న సెంట్రల్ ఏసీపీ కె. దామోదరరావుతోపాటు లా అండ్ ఆర్డర్ ఏడీసీపీ జి. రామకృష్ణ రాత్రి తొమ్మిది గంటల వరకు వంశీని ఎనిమిది గంటలపాటు విచారించారు. అనంతరం.. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన్ను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరోవైపు.. వంశీ అనుచరులైన ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన ఏలినేని వెంకట శివరామకృష్ణప్రసాద్ (35), కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలుకు చెందిన నిమ్మ లక్ష్మీపతి (35)లను కూడా పటమట పోలీసులు గురువారం రాత్రి అరెస్టుచేశారు. వైద్య పరీక్షల నిమిత్తం వారినీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం.. వంశీని కోర్టులో హాజరుపరచగా అర్ధరాత్రి 2 గంటల వరకు వాదనలు కొనసాగాయి. న్యాయ వ్యవస్థ అంటే లెక్కలేనట్లుగా.. చంద్రబాబు ప్రభుత్వం వేధింపులతో బరితెగిస్తోందనడానికి వంశీ అరెస్టే ఉదాహరణ. ఎందుకంటే.. ఏకంగా న్యాయమూర్తి ఎదుట స్వచ్ఛందంగా 164 సీఆర్‌పీసీ కింద నమోదుచేసిన వాంగ్మూలాన్ని కూడా బేఖాతరు చేస్తూ అక్రమ కేసులకు టీడీపీ కూటమి సర్కారు తెగిస్తోంది. అసలు వంశీపై అక్రమ కేసుకు ప్రాతిపదికగా పోలీసులు చెబుతున్న గన్నవరం టీడీపీ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్ ముదునూరి సత్యవర్ధన్ ఫిర్యాదే అబద్ధమని కోర్టు సాక్షిగా ఇటీవల తేలిపోయింది. ఖాళీ కాగితాలపై తన సంతకం తీసుకుని ఫిర్యాదు చేశారని.. అసలు ఫిర్యాదులో ఏముందో కూడా తనకు తెలియదని సత్యవర్ధన్ సాక్షాత్తూ న్యాయమూర్తి ఎదుట స్పష్టంచేశారు. వంశీ తనను బెదిరించనేలేదని.. తనపై దౌర్జన్యం చేయలేదని స్వచ్ఛందంగా వెల్లడించి తన ఫిర్యాదును వాపసు తీసుకున్నారు. దీంతో ప్రభుత్వ పెద్దలు ఇది అవమానంగా భావించి ఎలాగైనా వంశీని అరెస్టుచేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో సుదీర్ఘ చర్చల అనంతరం సత్యువర్ధన్ కిడ్నాప్ పన్నాగం పన్నినట్లు తెలుస్తోంది. మరోవైపు.. పోలీసులు సైతం కోర్టులోని పరిణామాలన్నింటినీ బేఖాతరు చేస్తూ రెడ్‌బుక్ కుట్రనే కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో సత్యవర్ధన్ తమ్ముడు కిరణ్‌పై ఒత్తిడి తెచ్చి అవాస్తవ ఆరోపణలతో మరో అబద్ధపు ఫిర్యాదును ఈ నెల 12న ఇప్పించారు. మాజీ ఎమ్మెల్యే వంశీ, కొమ్మా కోట్లు, భీమవరపు రామకృష్ణ, గంటా వీర్రాజు తదితరులు తన సోదరుడిని కిడ్నాప్ చేసి కేసు వాపసు తీసుకునేలా బెదిరించి, భయపెట్టారని అందులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే పటమట పోలీసులు వంశీపై అక్రమ కేసు నమోదు చేశారు. అంటే.. తమకు అసలు న్యాయ వ్యవస్థ అంటే ఏమాత్రం లెక్కలేదన్నట్లుగా చంద్రబాబు ప్రభుత్వం బరితెగిస్తోందన్నది వంశీ అరెస్టు ద్వారా స్పష్టమవుతోంది.కాగా, వంశీ అరెస్టుపై విజయువాడ పటమట పోలీసుస్టేషన్‌లో గురువారం హైడ్రామా నడిచింది. హైదరాబాదు నుంచి వంశీని పటుమట స్టేషన్‌కు తీసుకొస్తారని పోలీసులు లీకులు ఇవ్వడంతో మీడియా అంతా అక్కడికి చేరుకుంది. చివరికి భవానీపురం స్టేషన్‌కు, అక్కడ వంశీని కారుమార్చి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో రైటర్, ఇతర సిబ్బంది కేసుకు సంబంధించిన పత్రాలను రహస్యంగా తరలించారు. వంశీని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చిన పోలీసులు

**వల్లభనేని వంశీకి రిమాండ్..**

14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్ ఇస్తూ 4%స్త్ర–ూజవీవీ% కోర్టు ఆదేశాలు జారి చేశారు. కాగా విజయవాడ సబ్ జైల్‌కి పోలీసులు వంశీని తరలించారు. వల్లభనేని వంశీతో పాటు లక్ష్మీపతి, కృష్ణప్రసాద్‌ను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

**సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ రికార్డు..**

మరోవైపు ముదునూరు సత్యవర్ధన్ గురువారం సాయయిత్రం పటమట పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యక్షముయ్యాడు. ఆయన్ను పోలీసులు రహస్యంగా స్టేషన్‌లో ఉంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. వంశీ అరెస్టు నేపథ్యంలో సత్యవర్ధన్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయటం చర్చనీయాంశంగా మారింది.

## బెల్టు పట్లపై అధికారుల ఆదేశాలు కఠినం! కిందిస్థాయి అధికారులు నెల మామూళ్ల బేరం!

ఏర్పాటు చేయడం జరిగింది. అయితే మద్యం షాపుల్లో మద్యం ధరలపై ఎలాంటి అదనపు రేట్లు విధించకుండా, బెల్ట్ షాపులను ఏర్పాటు చేయకుండా సారా పోలీసులకు, సివిల్ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు ఇచ్చి...!! ఇలాంటి అక్రమ, విక్రయాలు ఎక్కడైనా చోటు చేసుకుంటే శిక్షార్హులని.. వారిపై కేసులు నమోదు చేసి వారికి మద్యం సరఫరా చేసే మద్యం యజమానుల షాపులను కూడా సీజ్ చేస్తామని అగ్రిమెంటు రూపంలోనూ ప్రభుత్వం కట్టిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది, అయితే కంచె చేను మేసిన చందంగా అరికట్టాల్సిన పోలీసులే వారికి అండగా నిలిచి అక్రమ విక్రయాలకు చేతులు చేస్తున్నారంటే జిల్లాలోనే రైల్వే కోడూరు నియోజకవర్గం మొదటి స్థానంలో ఉన్నట్లే తెలుస్తుంది. ఈ నియోజకవర్గంలో అధికంగా వై కోట బుడుగుంట పల్లి అయ్యవారిపల్లి గాదిల పెద్దవరంపాడు రాజుగుంట నాగస్వరం, అనంతరాజుపేట, వివి కండ్రిక, హైవే పరిధిలో ఉన్న కూల్ డ్రింక్ షాపులు వంటివి.. పలు ప్రాంతాల్లో పోలీసుల మాటునే నాటు సారా విక్రయాలు కూడా జరుగుతున్నాయి. ప్రాణాంతకమైన స్పిరిట్ మధ్యాలు కూడా జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు కూడా బాగానే వినబడుతున్నాయి. సారా పోలీసులు బెల్ట్ షాపులు విక్రయించేందుకు అండగా నిలిచి నెల మామూలు దండుకుంటే సివిల్ పోలీసులు మద్యం షాపుల యజమానులకు పక్కనే మద్యం విక్రయాలకు అవకాశాలు కల్పించి వారి వద్ద నుంచి నెల మామూళ్లు దండుకుంటూ ఇరు పోలీసులు ఒక ఒప్పందానికి వచ్చినట్టు కూడా తెలుస్తుంది. రైల్వేకోడూరు నియోజకవర్గంలో దాదాపుగా 600కు పైగా బెల్ట్ షాపులను సారా పోలీసుల అండతో ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. అయితే విక్రయించడం యధాతధంగా జరిగినప్పటికీ కంటికి రెప్పలా పోలీసుల తనిఖీల సమయంలో తమ కంటపడకుండా తప్పుకునేందుకు అవకాశాలు కూడా చూసుకోవాలని పోలీసులే వారికి ముందే హెచ్చరికలు చేసి తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తుంది. దీంతో బెల్ట్ షాపులకు మద్యం షాపుల యజమానులు ఒక్కొక్కరి నుంచి లక్ష మొదలుకుని ఐదు లక్షల వరకు డిపాజిట్లు కట్టించుకుని మద్యం సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో బెల్ట్ షాపుల అమ్మేవారు 99 రూపాయల బాటిల్ పై 25 రూపాయలు అదనంగా పెంచి, ఎక్కువ ధరలు ఉన్న బీరు, బ్రాందీ బాటిల్ పై 50 నుంచి 100 రూపాయల వరకు సమయాన్నిబట్టి రోజులో 24 గంటలు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. వీటిపై ఇరు శాఖల పోలీసు అధికారులను వివరణ కోరగా వాటిని అదుపు చేయాల్సింది సారా పోలీసు లేనని పల్లెల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు కాకుండా చూడాల్సిన బాధ్యత సివిల్ పోలీసులదేనని ఒకరిపై ఒకరు నెపం మోపుకుంటూ సమాధానం ఇచ్చారు...

## యుద్ధం ముగింపుపై పుతిన్‌తో మాట్లాడా

### తక్షణమే చర్చలు ప్రారంభిస్తాం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

(మొదటి పేజీ తరువాయి)



వాషింగ్టన్: దాదాపు మూడేండ్ల నుంచి సాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడబోతున్నదా? అంటే, 'ఔను' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఈ విషయమై రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌లో సంభాషించినట్టు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. ఎలాంటి ఆలస్యం లేకుండా తమ బృందాలు వెంటనే చర్చలు ప్రారంభించేందుకు ఇద్దరమూ అంగీకరించామని ట్రంప్ వెల్లడించారు. తమ మధ్య సంభాషణను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి తెలపడం ద్వారా చర్చల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. చర్చలకు నేతృత్వం వహించే బాధ్యతను ఆయన పలువురు ఉన్నతాధికారులకు అప్పగించారు. కాగా, దాదాపు గంటన్నర పాటు ట్రంప్, పుతిన్ ఫోన్ మాట్లాడుకున్నారని, ట్రంప్‌ను మాస్కోలో పర్యటించాల్సిందిగా పుతిన్ ఆహ్వానించారని రష్యా వర్గాలు తెలిపాయి.

**రష్యాతో భూభాగ మార్పిడికి సిద్ధం: జెలెన్‌స్కీ**

రష్యాతో భూభాగ మార్పిడికి తాము సిద్ధమని అంతకుముందు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యా ఆక్రమించుకున్న ఉక్రెయిన్ ప్రాంతంలోని భూభాగానికి బదులుగా తాము ఆక్రమించుకున్న రష్యా ప్రాంతానికి చెందిన కుర్స్కుని అప్పగించేందుకు సిద్ధమని ఆయన ప్రతిపాదించారు. అయితే చర్చలకు ఇరు దేశాలను తీసుకువచ్చే కీలక పాత్రను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోషించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు షరతు విధించారు. దాదాపు మూడేళ్లుగా రెండు దేశాల మధ్య సాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు భూభాగాల బదిలీ ఒప్పందం ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించుకున్నది. అనంతరం 2022లో డొనెట్స్, ఖేర్సన్, లుహాన్స్, జపోరిజియా భూభాగాలతోసహా మరికొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నది.



# వెలుగు మాజీ యానిమేటర్ చేతివాటం

## సుమారు ఐదు లక్షలు స్వాహా

## పోలీసులకు ఫిర్యాదు చేసిన డ్వాక్రా గ్రూప్ సభ్యులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 13, కారంపూడి.

వెలుగు మాజీ యానిమేటర్ చేతివాటం ప్రదర్శించిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడిలోని ఎస్సీ కాలనీలో జరిగింది. కారంపూడి పట్టణంలోని ఎస్సీ కాలనీలోని భారతరత్న మహిళా పొదుపు గ్రూప్ లో మాజీ యానిమేటర్ జ్యోతి సుమారు 5 లక్షల రూపాయలు చేతివాటం చేసినట్లు గ్రూప్ సభ్యులు ఆలస్యంగా వెలుగులోకి తీసుకురావడంతో మండలంలో ప్రజలు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఈ ఘటనపై గ్రూపు సభ్యులు బుధవారం సాయంత్రం కారంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై కారంపూడి ఎస్సై వాసు సరైన విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఏపీఎం శివకుమార్ వివరణ కోరగా... భారతరత్న గ్రూపులో అవకతవకులు జరిగాయని గ్రూప్ సభ్యులు మా దృష్టికి తీసుకురాగా.. రికార్డులు పరిశీలించగా డబ్బులు బ్యాంకులో జమ కానట్లుగా బ్యాంక్ స్టేట్మెంట్ లో తేలినట్లు ఏపీఎం శివకుమార్ తెలిపారు. దీనిపై మాజీ యానిమేటర్ జ్యోతి విచారణకు పిలవగా సహకరించకపోవడంతో దీంతో గ్రూప్ సభ్యులు కారంపూడి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్,బీ కదిరిప్ప

కదిరి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 13 :-కదిరి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు అనారోగ్యంతో బాధపడుతూ గత మూడు రోజులుగా చికిత్స పొందుతున్న ఒడిసి మండలం సున్నంపల్లి సి పి ఎమ్ మండల కార్యదర్శి వీ వెంకటరమణ కుమారుడు వీ రామకృష్ణను గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కదిరప్ప పలువురు పార్టీ కార్య కార్యకర్తలు కలిసి పరామర్శించారు.వారి అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.కమ్యూనిస్టు పార్టీ అన్ని రకాలుగా ఆదుకుంటుందని వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. వీరితో పాటు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర, తిప్పన్న,శ్రీనివాసులు,తదితరులు పరామర్శించారు.



# సరైన పత్రాలు లేని పది వాహనాలకు జరిమానా : ఆర్టీఓ శేషు రెడ్డి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 13, కారంపూడి.కూలీల ఆటోలలో అధిక సంఖ్య జనాభాను ఎక్కిస్తే జరిమానా విధించడం జరుగుతుందని మాచర్ల ఆర్టీఓ శేషు రెడ్డి అన్నారు. స్థానిక కారంపూడి పట్టణంలోని వినుకొండ రహదారిలోని సాగర్ మెయిన్ కెనాల్ వద్ద సరైన పత్రాలు లేని.. పది వాహనాలకు గురువారం జరిమాణం విధించడం జరిగిందని శేషు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరు .. తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే ఇన్సూరెన్స్ ని కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రత్యేకంగా ఆయన కోరారు. ప్రమాదవశాత్తు .. మరణిస్తే తమపై ఆధారపడిన కుటుంబమైన బతుకుతుందని అయన అన్నారు. రహదారిపై ప్రయాణిం చేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా సూచనలు పాటించాలని అన్నారు. సూచనలు పాటించటం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాచర్ల ఆర్టీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కొమెర దుర్గారావు నీ పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 13, మాచర్ల.

మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ఇటీవల అనారోగ్యానికి గురై గుంటూరు లోని ఓ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని డిశ్చార్జ్ అయి ఇంటికొచ్చారు. ఇంటి కొచ్చిన దుర్గారావు నీ కలసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పలకరించడం జరిగింది. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# శ్రీ అనంతపురం గంగమ్మ ను దర్శించుకున్న ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ మహేష్

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13

రాయలసీమలో పేరుగాంచిన అన్నమయ్య జిల్లాలక్కిరెడ్డిపల్లి మండలంలోని శ్రీ అనంతపురం దేవస్థానం నందు గురువారం కడప ఆల్ ఇండియా రేడియో ఇన్చార్జి స్టేషన్ డైరెక్టర్ చుండూరు మహేష్ శ్రీ గంగమ్మ అమ్మవారిని, సందర్శించికోన్నరు.ఆలయ పూజారి స్టేషన్ డైరెక్టర్ మహేష్ కు ఖండువ పూలమాల తొ సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. పూజారి చెల్లు గంగరాజు, అమ్మవారి మహత్యం గురించి ఆలయ చరిత్రను స్టేషన్ డైరెక్టర్ చుండూరు మహేష్ తెలియజేసారు. ఈ నెల 28 నుంచి 3 రోజుల పాటు అమ్మవారి జాతర జరుగుతుందని అత్యంత వైభవంగా రాయలసీమ, తెలంగాణా, తమిళనాడు,కర్నాటక ఆంధ్ర ప్రాంతం నుంచి ఈ జాతరకు భక్తులు తరలివచ్చి బోనాలు భక్తిశ్రద్ధలతో సమర్పించుకొని మొక్కులు తీర్చుకుంటారని కుంకుమ బండి, చాందిని బండ్లు ఎదుట, కోలాటాలు, చెక్కభజనలు, బండలాగుడు పోటీలు,వీధి నాటకాల ప్రదర్శన,డప్పు శబ్దాల నడుమ జాతర జరుగుతుందని ,రేలారే రేలా,జబర్దస్త్ షో లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు , నిర్వహి%శీ%చడం జరుగుతుందని స్టేషన్ డైరెక్టర్ మహేష్ కు తెలియజేశారు. త్వరలో జరుగ బోవు జాతరకు ఆయనను ఈ సందర్భంగా ఆహ్వానించారు. స్టేషన్ డైరెక్టర్ తో పాటు రేడియో అనౌన్సర్ రవికుమార్ రెడ్డి,సమరసత సేవా ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా సహసంస్కృతి ప్రముఖ్, రేడియో రంగస్థల కళాకారుడు తుమ్మల హరినాథ్, ఆలయ సిబ్బంది మధుసూదన రెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి.

## కిడ్స్ పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మిషన్ విజయవాడ సెక్రెటరీ స్వామి సితీ కంటా నంద జి మహారాజు

జనసముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 13. శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్థానిక కిడ్స్ పాఠశాలలో విద్యార్థిని ,విద్యార్థులకు నైతిక, ఆధ్యాత్మిక విలువల గురించి క్లాసులు నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ రామకృష్ణ మిషన్ సెక్రటరీ స్వామి సితి కంటానంద జి మహారాజ్ హాజరై, ముందుగా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వామీజీ ప్రసంగిస్తూ విద్యార్థినీ, విద్యార్థులు విద్యార్థి దశనుండే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకొని స్వామి వివేకానంద కలలుగన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థి దశనుండే నైతిక విలువలు పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి స్కూలు మరియు ప్రతి కాలేజీలో కూడా స్వామి వివేకానంద సాహిత్యం పై పరీక్షలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా శ్రీరామకృష్ణ సేవాసమితికి మానస పుత్రిక అయిన ఈ కార్యక్రమం,



నిరంతరముగా ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో కూడా విద్యార్థి ,విద్యార్థులకు ఎల్లప్పుడూ ఏర్పాటు చేస్తామని గోవిందరెడ్డి పిలుపునిచ్చారు . అనంతరం కిడ్స్ పాఠశాలలో నిర్వహించిన జాగృతి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు స్వామీజీ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ పాఠశాల ఇన్చార్జి పవన్ కుమార్, శ్రీ రామకృష్ణ సేవా సమితి వైస్ ప్రెసిడెంట్ గంద్రకోట శివ సుందర ప్రసాద్, హెచ్ఎం ముత్యాల పాపి రెడ్డి,సంగీత ఉపాధ్యాయులు షేక్ చినలాలు సాహెబ్,రామాంజి, తుమృకోట శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు రామయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు .

# ఎంఎస్ ఎం ఈ సర్వే ప్రక్రియ వేగవంతంగా నమోదు చేయాలి

**పెండింగ్ లో ఉన్న రికార్డులను నాలుగు రోజుల లోపల పూర్తి చేయాలి**

**గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 13 :-జిల్లాలోని వివిధ మండలాల్లో పౌరుల డేటా తప్పిపోయిన పురోగతిని మెరుగుపరచాలి లేకుంటే సంబంధిత ఎంపీడీఓ లకు మెమో జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను హెచ్చరించారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కమిషనర్లు, డివిజనల్ పంచాయతీ అధికారులు,ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, గ్రామ,వార్డ్,సచివాలయ నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి,ఉమ్మడి జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య,పరిశ్రమల శాఖ శాఖ జీఎం నాగరాజు,చేనేత శాఖ ఏడి రామకృష్ణయ్య ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి అర్బన్లో 1177 మంది పౌరుల డేటా పెండింగ్లో ఉంది.ఎమ్ యూ డీ రికార్డులు భారీగా పెండింగ్లో ఉన్నాయి. పెండింగ్లో ఉన్న అన్ని రికార్డులను 4 రోజుల్లో పూర్తి చేయాలి.తనకల్లు 2193 రికార్డులు పెండింగ్లో ఉన్నాయి.తనకల్లు,కనగాని పల్లి,పరిగిమండలాల్లో పౌరుల డేటా తప్పిపోయిన పురోగతిని మెరుగుపరచాలి లేకుంటే సంబంధిత ఎంపీడీఓ లకు మెమో జారీ చేయడం జరుగుతుందని ఆదేశించారు.జిల్లాలోని అందరూ ఎంపీడీఓ లు మరియు మున్సిపల్ కమిషనర్లు సీ ఎస్ డీ టీ మరియు ఎఫ్ షాప్ డీలర్లతో సమన్వయం చేసుకుని రేపు సాయంత్రం బియ్యం కార్డులో ఉన్న పౌరుల డేటా పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.హిందూపూర్ అర్బన్ ఆరోగ్యశ్రీ కార్డులో ఉన్న పౌరుల డేటా చాలా ఎక్కువగా ఉంది.పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.0 నుండి 6 సంవత్సరాల వయస్సు ఉన్న ఆధార్ లేని పిల్లలు ఆధార్ కార్డు ఇప్పించవలసిన బాధ్యత మీపై ఉన్నదని అందుకు జిల్లాలోని అందరు ఎంపీడీవోలు ఎంపీడీఓ లు మరియు ఎమ్ సీ లు మీ సచివాలయ సిబ్బందిని ఐసీ డి ఎస్ శాఖతో సమన్వయం చేసుకుని సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు హెచ్ హెచ్ జియో కోఆర్డినేట్స్ మ్యాపింగ్అందరూ ఎంపీడీఓ లు మరియు



మున్సిపల్ కమిషనర్లు గృహాల జియో కోఆర్డినేట్స్ మ్యాపింగ్ను దారి మళ్లించిన డేటాను నిర్ధారించుకోవాలి అన్ని గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రతి హెచ్ హెచ్ ని సందర్శించి ఖచ్చితమైన జియో కోఆర్డినేట్ అయ్యిందా లేదా గ్రహించి పెండింగ్లో ఉన్న డేటా రేపు సాయంత్రం పూర్తి కావాలి ఆదేశించారు.ఎమ్ ఎస్ ఈ ఎస్ సర్వే ప్రక్రియ వేగవంతంగా చేయాలని ఎంపీడీవోలు ఆదేశించారు. పుట్టపర్తి అర్బన్లో 2135 లో 272 మాత్రమే పూర్తయ్యాయి మరియు హిందూపూర్ అర్బన్లో 2240 లో 14034 మాత్రమే పూర్తయ్యాయి. క్షేత్రస్థాయిలో ధృవీకరించి, సర్వే పురోగతిని మెరుగు పరచడానికి లబ్ధిదారులకు అవగాహన కల్పించండి.సర్వేను 100 శాతం పూర్తి చేయడానికి పుట్టపర్తి అర్బన్కు జిఎమ్ ఇండస్ట్రీస్ను ప్రత్యేక అధికారిగా నియమించాలని జీ ఎస్ నోడల్ అధికారి ఆదేశించారు.ఈ నెల ఫిబ్రవరి 15న అన్ని ఎంపీడీఓ లు జీపీ స్థాయిలో ఎస్ డబ్ల్యూ పీసీ షెడ్ల గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.తడి చెత్త,పొడి చెత్త,హానికరమైన చెత్తకు ప్రత్యేకమైన డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని డివిజన్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. కార్యాలయాలు పాఠశాలలు,ఆసుపత్రులు,పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పల్నాడులో లెదర్ పార్క్ ఏర్పాటుకు సహకరించండి... ప్రాజెక్ట్ ప్రతినిధులతో మినిస్టర్ టీజీ భరత్ ను కలిసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 13, పల్నాడు జిల్లా.

పల్నాడు జిల్లాలో లెదర్ పార్క్ ఏర్పాటు కోసం టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంత గానో కృషి చేస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి వచ్చిన విదేశీ ప్రతినిధులతో కలిసి,, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను కలిసి ప్రాజెక్ట్ ఏర్పాటు సహకరించాలని అభ్యర్థించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవంతిలో.. మంత్రి ని కలిసి ప్రాజెక్ట్ ఆవశ్యకతను వివరించారు. స్థల పరిశీలన విషయాలను, ప్రాజెక్టుతో జరిగే లబ్ధిని, ఉపాధి అవకాశాల గురించి.. మంత్రి టీజీ భరత్ తో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చర్చించారు. అలాగే ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈవో సాయి కాంత్ వర్మ ని, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తో కూడా ఈ లెదర్ పార్క్ ప్రాజెక్టు గురించి ప్రతినిధులతో కలిసి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు భేటీ అయ్యారు.





# ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : పిల్లి మాణిక్యాలరావు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 13.

ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 13-2-2025 అనగా గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కూటమి %మీాజ% అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారితో కలిసి పాల్గొన్న లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసికట్టుగా పని చేసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడమైంది.

# గట్టుమీద పల్లెలో పేదలకు ఇళ్ల స్థలాలు చూపాలి

## తాసిల్దార్ కార్యాలయం ఎదురు జరిగిన ధర్నాలో సిపిఐ డిమాండ్

చిట్వేలి జనసముద్రంన్యూస్,ఫిబ్రవరి 13 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిపి మండల్ జూనియర్ అసిస్టెంట్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. రైతు సంఘం నాయకులు తిప్పన ప్రసాద్ హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చిట్వేలు మండల పరిధిలో నిరుపేద అయినటువంటి వారికి ఇంటి పట్టాలు. బంజరు భూబంజరు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు అదేవిధంగాచిట్వేలు మండలంలో 2017 సంవత్సరంలో తిమ్మాయపాలెం పంచాయతీ గట్టుమీద పల్లెలో సర్వే నెంబర్ 2 లో79 లో ఈ రెండు సర్వే నెంబర్లలో ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగినది ఇంతవరకు ఇచ్చిన పట్టాలకు హద్దులు చూపించలేదు ఎన్నో దపాలుగా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ రాజంపేట ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు 2022 సంవత్సరంలో రాజంపేట ఆర్డీవో గారు కోదండరామిరెడ్డి మండలానికి వచ్చినప్పుడు గట్టుమీద పల్లెలో ఇచ్చిన ఇంటి పట్టాలకు ఒక వారం లోపు హద్దులు చూపించాలని హామీ ఇచ్చి అప్పుడు ఉన్నటువంటి తాసిల్దార్ గారికి చెప్పడం కూడా జరిగినది కానీ ఆర్డీవో గారు ఇంటి పట్టాలకు అద్దులు చూపించమని చెప్పిన గతంలో తాసిల్దార్ అధికార పార్టీ నాయకులు మాటలు విని వాళ్లకు తొత్తుగా మారి రాజకీయ అండదండలతో కాసులకు కక్కుర్తి పడి కబ్జాదారులకు తొత్తుగా మారి గట్టుమీద పల్లె ఇంటి స్థలాలు హద్దులు చూపించలేకపోయారు దాదాపు 3 సంవత్సరాలు గడిచినా కూడా ఇంతవరకు సదరు భూమిని



హద్దులు చూపించిన పాపాన పోలేదు ఇప్పటికైనా ఇప్పుడు ఉన్నటువంటి చిట్వేలిమండల తహసిల్దార్ మోహన కృష్ణ గారు గమనించి వెంటనే 2017 వ సంవత్సరంలో ఇచ్చిన పట్టాలకు హద్దులు చూపించవలసిందిగా తెలియజేసుకుంటున్నాము లేని పక్షంలో 03.03.2025 తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కటారి శంకరయ్య. సిపిఐ పార్టీ మాలే మారిపురం గ్రామ శాఖ కార్యదర్శి శ్రీను వికలాంగుల అధ్యక్షులు %ు%. ఆంధ్రయ్య రాజు సుక్క సురేష్ లక్ష్మీదేవి భాగ్యమ్మ. ఇండ్లు స్థలాల లేనివారు భారీ ఎత్తున కదిలి రావడం జరిగినది



## పంతంగుల గూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడి దాడి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 13 ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ డీపీవు ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం పంతంగలగూడెం గ్రామం లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా పంతంగలగూడెం గ్రామమునకు చెందిన ఇస్లావతు తాతారావు అను వ్యక్తి సారా తయారు చేయుచుండగా బట్టి వద్ద నుండి (10) లీటర్లు నాటు సారాయిను స్వాధీన పరచుకొని , సదరు వ్యక్తిని అదుపులో తీసుకొని అతని పై నాటు సారాయి కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి. ఎల్. నరసింహా రావు,అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!



## నాణ్యమైన విద్యను అందించండి: శాసనసభ్యులు జూలకంటి విద్యార్థులతో శాసనసభ్యులు జూలకంటి ముఖాముఖి.

జనసముద్రం న్యూస్ కారంపూడి ఫిబ్రవరి 13.

ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. గురువారం కారంపూడి మండల పరిధిలోని నరమాలపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి కావలసిన సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పంగులూరి.అంజయ్య, పంగులూరి.పుల్లయ్య, చప్పిడి రాము, మునుగోటీ.సత్యం, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల. సురేష్ యాదవ్,కటికల. బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ,బొల్లినేడి శ్రీనివాసరావు, పంగులూరి.లక్ష్మయ్య,కిలారి. పవన్, బొల్లినేడి. హరికృష్ణ, దోర్నాల బ్రహ్మారెడ్డి, నరసింహారెడ్డి,

## 15న ఓడి చెరువు ఐటిఐ కాలేజీ లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజా గ్రీవెన్స్

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 13:-



పుట్టపర్తి నియోజవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 15న(శనివారం) ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ కేంద్రంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్ ను ఏర్పాటు చేసినట్లు పిఆర్ఓ సంతోష్ రెడ్డి తెలిపారు.ముఖ్యంగా ఓడి చెరువు మండలం తో పాటుఅమడగూరు,నల్లమాడ మండలాలకు సంబంధించిన ప్రజలు,కూటమి పార్టీల కుటుంబ సభ్యులు ఈ ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రీవెన్స్ కార్యక్రమానికి ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు కూటమి పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు హాజరై ప్రజల సమస్యలను విన్నవించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. గ్రీవెన్స్ కు హాజరయ్యే ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## ఊలపల్లి ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,ఫిబ్రవరి:13 తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమకి అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని స్వామివారిని అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలోపాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకున్నారు . ఈకార్యక్రమంలో వీరి వెంట బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి(బుజ్జి), మాజీ సొసైటీ ప్రెసిడెంట్ గుండ్రాల విజయ శేఖర్,దుంగల శ్రీను,మునూరు శంకర్, మామిడాల నాగబాబు,పంపన పుల్లయ్య, అనుసూరి రాజు,కాళ్ళ వెంకట్రావు,రాయుడు అప్పారావు,పంపన త్రిమూర్తులు, గుత్తుల శ్రీను,కర్రి నర్సిరెడ్డి,కాళ్ళ గోవిందు,పంపన చందర్ రావు,కాళ్ళ శ్రీను,కేత శ్రీను, వాసంశెట్టి గోవిందు,గుత్తుల గోవిందు,పంపన సత్తిబాబు, పంపన నాగబాబు మరియు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## పామిడి లో భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13( పామిడి )పామిడి మండల కేంద్రంలో, పీ ఎం శ్రీ టి.సి. గవర్నమెంట్ హై స్కూల్ పామిడి నందు భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ను శుక్రవారం రోజున ప్రారంభించబడినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. స్కౌట్స్ మరియు గైడ్స్ కార్యక్రమంతో విద్యార్థులకు నైతిక విలువలు, సేవా దృక్పధము అలవ డుతుంది. స్కౌట్స్ మరియు గైడ్స్ వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో విద్యా,ఉపాధి అవకాశాలలో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుంది. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ సిహెచ్.వరహాలు, గైడ్ కెప్టెన్ జి.రమ్యకృష్ణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి.హరిత,వైస్ చైర్మన్ నబి రసూల్ ఉపాధ్యాయులు ఎన్. భాగ్యలక్ష్మి దేవి మరియు ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్స్ లో మెరిసిన సిఓఈ అలుగునూర్ విద్యార్థులు

కరీంనగర్ ఫిబ్రవరి 13(జనసముద్రం న్యూస్):

మంగళవారం రోజున విడుదలైనటువంటి జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాల సివోఇ అలుగునూర్ విద్యార్థిని విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీ విద్యార్థులగు జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్ ఎన్టిఏలో మంచి స్కోర్ సాధించారు వీరిలో పి. శివకుమార్ 91 పర్సంటైల్ ఉత్తీర్ణత, శార్వాణి 90 పర్సంటైల్ ఉత్తీర్ణత సాధించారు. 8 మంది విద్యార్థులు 80 పర్సంటైల్ పైన ఉత్తీర్ణత సాధించారు, వీరిని కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించి ఒక్కొకరికి 500 రూపాయలు ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. వీరితో పాటు వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, సూపరిండెంట్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సుదర్శన్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.



## శ్రీ శ్రీనివాస పెట్రో మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

జనసముద్రంన్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దమ్మపేట మండలం

గండుగులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీనివాస పెట్రో మార్ట్ పెట్రోల్ బంక్ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యతమైన ఆయిల్ ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం రెడ్యాలపాడు గ్రామంలో మడివి నాగబాబు వెంకటలక్ష్మి దంపతుల కుమారులు మహీధర్. జస్వంత్.పంచ కట్టు వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## అమరావతి లోని జెబి గార్డెన్స్ లో జరిగిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ %ు% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రి. జి. నం 197/2015)రాష్ట్ర సమితి విస్తృత సమావేశం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 13. అమరావతి లోని జెబి గార్డెన్స్ లో 12/02/25 అనగా బుధవారం 13/02/25 అనగా గురువారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు , సీపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, అసోసియేషన్ నాయకులు వి. తిరుపతిరావు, ఈవీ నాయుడు , బివి చంద్రశేఖర్, మల్లికార్జున రావు, పల్నాడు జిల్లా కార్యదర్శి వి. మధుసూదనరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు కేతినేని. ఆగస్టీన్, కార్యదర్శి కరీముల్లా, మహిళా నాయకులు అంజనీ దేవి,పాపాయమ్మ మరియు నరమాల చంద్రయ్య, కొత్త నాగేశ్వరావు పలువురు ఏజెంట్లు, అగ్రిగోల్డ్ కస్టమర్లు పాల్గొన్నారు



## గౌనిపల్లి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు

ఓడిచెరువు, జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి13 :ఓడీసీ మండలంలోని అల్లాపల్లి గ్రామ పంచాయతీ గౌనిపల్లి గ్రామంలో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి సూచనలు మేరకు గురువారం గౌనిపల్లి గ్రామంలో గ్రామస్తులు,దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు నియత్రించడమే కాకుండా అసాంఘిక కార్యకలా పాలకు చోటు లేకుండా ఉపయోగంగా ఉంటుందన్నారు.ఈ కార్య క్రమంలో దుకాణా దారులు, గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.



## జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పర్యటించిన సింగరేణి సంస్థ సీఎం డి ,ఎన్ బలరాం(ఐఆర్ఎస్):

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 13: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో గురువారం రోజున సింగరేణి సంస్థ ( సిఎండి) ఎన్ బలరాం, (ఐ ఆర్ ఎస్) పర్యటించారు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో నూతనంగా నిర్మించి ప్రారంభించిన సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సింగరేణి సంస్థ సీఎం డి ఎన్ బలరాం (ఐ ఆర్ ఎస్) ఎల్వి సూర్యనారాయణ డైరెక్టర్ (ఆపరేషన్) కే వెంకటేశ్వర్లు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) తో కలిసి ఆలయాన్ని సందర్శించారు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా సీతారామచంద్రస్వామి ఆలయంలో సింగరేణి సంస్థ (సిఎండి)ఎన్ బలరాం (ఐఆర్ఎస్) ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీఎం డి డైరెక్టర్లను స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు, సింగరేణి సంస్థ ( సీఎం డి) ఎన్ బలరాం (ఐ ఆర్ ఎస్) మాట్లాడుతూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సంరక్ష నార్ధం నూతన సీతారామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించుకోవడం శుభసూచకమన్నారు, అనంతరం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పై సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ పవర్ ప్లాంట్ యొక్క (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్) పనితీరు బాగుందని అధికారులను ఉద్యోగులను అభినందించారు, ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లో కొనసాగించి జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్లాంట్ చీఫ్ ఆఫ్ (ఓ %ు% ఎం) జె ఎన్ సింగ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటి యు సి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, పవర్ ప్లాంట్ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, సి ఎం ఓ ఏ ఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం (సివిల్) కె ఎస్ ఎన్ ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) సుధాకర్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

**బిజెపితో పార్టీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్న బిఆర్ఎస్ పార్టీ**

**బిజెపికి ఓటు వేస్తే పట్టభద్రులకు ఒరిగేది ఏముండదు**

**పదేళ్లపాటు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ**

**ట్యూటర్ స్థాయి నుండి విద్యాసంస్థలు ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగిన నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉంటుంది**

**ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





చొప్పదండి(జనసముద్రం న్యూస్):నియోజకవర్గంలో గంగాధర మండలం మంగపేట గ్రామపంచాయతీ పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా మండలం కురిక్యాల నుండి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులు వందలాదిగా బైకు ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానమని, రాజకీయ కురువృద్ధుడు, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న జీవన్ రెడ్డిని గెలిపించిన విధంగానే పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో పట్టభద్రులు నిరుద్యోగులు, ఉద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. పోటీ పరీక్షలను నిర్వహించిన క్రమంలో పేపర్ను లీక్ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, పాన్ షాపులు, జిరాక్స్ సెంటర్లలో పోటీ పరీక్షల పేపర్లు అమ్మిన చరిత్ర బిఆర్ఎస్ పాలనలో జరిగిందని గుర్తు చేశారు. బిజెపి పార్టీతో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని పార్లమెంట్ ఎన్నికల్లో అమ్ముడుపోయినట్లు మరోసారి అమ్ముడు పోవడానికి సిద్ధమైందన్నారు. పదేళ్లలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లేవని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలను మొదలుకొని స్థానిక సంస్థల ఎన్నికల వరకు రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే కానీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, పుల్కం నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, తోట సంధ్యా కరుణాకర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య, పద్నాల రాజన్న, చక్రపాణి, అట్ల శేఖర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, మల్లేశం చందు, మధు, శంకరయ్య, మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు

# రాఘవేంద్ర విద్యా సంస్థల ఆధ్వర్యంలో మెగా మోటివేషనల్ క్లాస్ ఘనంగా నిర్వహించారు

ఫిబ్రవరి 13 గురువారం రోజున

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని కరిమల జూనియర్ కళాశాలలో రాఘవేంద్ర విద్య సంస్థల ఆధ్వర్యంలో మోటివేషనల్ సభ ఘనంగా జరుపుకున్నారు అనంతరం సుధీర్ సాంద్ర కౌన్సిలర్ ? సైకాలజిస్ట్ మాట్లాడుతూ మొదటగా జన్నారం మండలంలో ఉన్న అన్ని గ్రామాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులను ప్రేమించాలని తల్లిదండ్రుల మాటలకు విలువనిస్తూ బ్రతకాలని తల్లిదండ్రులను అనాధ ఆశ్రమాలలో వేయకుండా చూడాలని తల్లిదండ్రుల తర్వాత గురువులను మరియు టీచర్స్ ను గౌరవించాలని వారు చెప్పేది భవిష్యత్తులో విద్యార్థులైన మీకు ఎంతో అనుభవాలను ఇస్తూ మంచి స్థాయిలో స్థిరపడి ఉద్యోగాలు సంపాదించుకొని సంతోషంగా ఉండాలని అదేవిధంగా కాలేజీలలో కానీ పాఠశాలలో కానీ విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా తీసుకొని డ్రగ్స్ కు బానిస చేస్తున్న వారిని తక్షణమే విద్యార్థులే వారికి తగిన గుణపాఠం చెప్పి ఇలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యార్థుల పాత్ర ఎంతో ఉండాలని వారు అన్నారు అనంతరం దేశంలోని ముఖ్యమైన ఐదుగురిలో ఒకరు మొదటగా తల్లి 2 తండ్రి 3 గురువు 4 మేజర్ 5 రైతులు వీరు లేకపోతే దేశంలో మనగాడలేదని గురువులు చెప్పేది శ్రద్ధతో విని పెద్ద పెద్ద ర్యాంకులు తెచ్చుకొని తల్లిదండ్రులకి మంచి పేరు ప్రతిష్టలను తేవాలని అదేవిధంగా ఈ రోజుల్లో వచ్చిన స్మార్ట్ ఫోన్లను పట్టుకొని పబ్జి వివిధ ఆన్లైన్ గేమ్ ఆడుతూ సెల్ఫోన్ వాడకం ఎక్కువ అయిందని విద్యార్థిని విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి విద్యకు దగ్గరలో ఉండి చెడుకు బానిస కాకుండా ఉండేలా చూసుకోవాలని వారు కోరారు అనంతరం రాజేందర్ బోల్ల



మోటివేషనల్ స్పీకర్ మాట్లాడుతూ సినిమాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా విద్యార్థినీ విద్యార్థులను క్రమ పద్ధతిలో ఉండి విద్యలో ముందుండాలని వారు కోరారు యొక్క కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల ఇప్పటివరకు కొన్ని వందల మందికి విద్యను అందించి ఎంతో పేరు తెచ్చుకుందని అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు మరియు వర్షాకాలంలో గొడుగులు స్కూల్ డ్రెస్సులు ఇస్తూ రాఘవేంద్ర విద్యా సంస్థలు జన్నారం మండలంలో కాకుండా వివిధ మండలాలలో కూడా అందరిని ఆదరిస్తూ విద్యాసంస్థలను ముందుకు తీసుకువెళ్లాలని వారు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల మాజీ జెడ్పిటిసి రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ చంద్రశేఖర్ నరేష్ అన్ని విద్యాసంస్థల చైర్మన్లు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 14న తెలంగాణ రాష్ట్ర బందును జయప్రదం చేయండి


జన సముద్రం న్యూస్ జన్నారం మండలం ఫిబ్రవరి 13 గురువారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ విలేకరుల సమావేశంలోమాట్లాడుతూకరీంనగర్ పట్టణ కేంద్రంలో గల కార్కన అడ్డ అంబేద్కర్ భవనం లో ముఖ్యుల సమావేశం నిన్న జరిగిందినీ ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బంద్ నిర్వహించి తహసీల్దార్,ఆర్ డి ఒ,సబ్ కలెక్టర్,మరియు జిల్లా కలెక్టర్ గార్లకు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేసిన వర్గీకరణను వెనక్కు తీసుకోవాలని గవ్వల శ్రీకాంత్ అన్నారు వర్గీకరణను వ్యతిరేకించే ప్రతి ఒక్కరు స్పందించి బంద్ లో పాల్గొనాలని గవ్వల శ్రీకాంత్ కోరారు.ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయడానికి అసెంబ్లీలో ఆమోదించి తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 14న తెలంగాణ రాష్ట్ర బందును ప్రతి ఒక్కరూ ప్రైవేట్ ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు వ్యాపార సంస్థలు అర్థం చేసుకొని బంద్ కు సహకరించి బంద్ చేయాలని వారిని రిక్వెస్ట్ చేశారు ఎందుకంటే వర్గీకరణ అనేది కేంద్ర ప్రభుత్వం గాని రాష్ట్ర ప్రభుత్వం గాని సుప్రీంకోర్టు కూడ చేయడానికి అధికారం లేదని ఏదైన చేయాలనుకున్నప్పుడు చట్టబద్ధంగా పార్లమెంటరీ సాక్షిగా అన్ని కులాలను వర్గికరణ చేయొచ్చని గవ్వల శ్రీకాంత్ అన్నారు దొడ్డిదారిన కావాలని కలిసున్న ప్రజలని ప్రజానీకాన్ని అందర్నీ తప్పుదోవ పట్టించడానికి కొట్లాడుకోవడానికి ఛాట్ల తౌడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టిందని అన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని చట్టపరిధిలో ప్రతి కులానికి న్యాయం జరిగే విధంగా పార్లమెంటు ద్వారా వర్గీకరణ చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజామాబాద్ పట్టపదుల ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల లక్ష్మి తో పాటు మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అర్ల రమేష్ అల్ ఇండియా అడ్వకేట్ పోరాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెతకని మహర్ కుల సంఘం లీగల్ అడ్వాజర్ పసుల రాజలింగం తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అల్తాటి వేణుగోపాల్ వంచిత్ బహుజాన్ అఘాడి (విబిఏ) పార్టీ జిల్లా అధ్యక్షులు కొల శ్రీనివాస్ ఉరాడి పవన్ కుమార్ గడ్డం శ్రీనివాస్ ముంజ తిరుపతి మారం ప్రశాంత్ పున్నం చందు దళిత బహుజన పార్టీ నాయకులు రాగి రాజేష్ వివిధ ప్రజాసంఘాల పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.13) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన తంతరపల్లి సులోచన - రాంచందర్ గౌడ్ దంపతుల కుమార్తె పూజ - కృష్ణ గౌడ్ ల వివాహం అవుషాపూర్ లోని రాక్ ఎన్క్లేవ్ లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో వినూత్న హోమ్స్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,నాయకులు పంజాల సత్తయ్య గౌడ్,తంతరపల్లి భాస్కర్ గౌడ్,బత్తుల శ్రీనివాస్ గౌడ్,ఆముదాల బాలరాజ్ గౌడ్,చేగురి రమానంద్,ఆముదాల లక్ష్మీనారాయణ గౌడ్,కడారి వెంకటేష్,కొలిచెలిమ బాలరాజు,ఆముదాల పాండు,ఆముదాల శ్రీధర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సరోజినీ నాయుడును ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలి

## కరస్పాండెంట్ శ్రీనివాస్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో సంఘసంస్కర్త, కవయిత్రి మరియు స్వాతంత్ర సమర యోధురాలు అయిన సరోజినీ నాయుడు యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని "జాతీయ మహిళా దినోత్సవం"మరియు" ఇంగ్లీష్ దినోత్సవాన్ని" ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, సరోజినీ నాయుడు యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, సరోజినీ నాయుడు మహిళా సాధికారత కోసం కృషి చేశారని అన్నారు. అంతేకాకుండా, సరోజినీ నాయుడు మంచి రాజకీయవేత్త, స్వాతంత్ర సమర యోధురాలు, కవి, వక్త మరియు మంచి పరిపాలన దక్షత గల స్త్రీ అని అన్నారు. కావున విద్యార్థులు సరోజినీ నాయుడును ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. తదనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు, ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభంని కలిసిన బీబీనగర్ మండల బునాదిగాని కాలువ ఆయకట్టు రైతులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.13)జనసముద్రం బీబీనగర్:-భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లోని నివాసంలో కలిసి బునాదిగాని కాల్వలో గుర్రపు డెక్క తొలగింపు విషయంలో ధన్యవాదాలు తెలియచేసి మండలంలో చివరి గ్రామాల వరకు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రతి పంటకు రెండు సార్లు గుర్రపు డెక్క ఆకులు తొలిగించటానికి తన స్వంత నిధులు వెచ్చించి రైతులకు చివరి ఎకరం వరకు నీరు అందేలా కృషి చేస్తానని చెప్పారు.త్వరలోనే బునాదిగాని మరియు బోల్లేపల్లి కాలువలను వెడల్పు చేసి రైతులకు నీరు అందేలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేందర్ నాయక్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా (గుడుంబా) స్థావరాలపై పోలీసుల దాడులు:

జన సముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 13: భీమారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ప్రభుత్వ నిషేధిత నాటు సారా (గుడుంబా) తయారు చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు పోలీసులు ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్టు భీమారం ఎస్ఐ కే శ్వేత తెలిపారు, ఎస్సై కె శ్వేత మాట్లాడుతూ బూరుగుపల్లి గ్రామంలో ప్రభుత్వ నిషేధిత నాటు సారా (గుడుంబా) తయారు చేస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో ఎక్సైజ్ పోలీస్ ల సంయుక్త దాడులలో రెండు లీటర్ల గుడుంబా (70) లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నట్టు, భీమారం మండలంలో ప్రభుత్వ నిషేధిత నాటు సారా (గుడుంబా) తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు, దాడులలో పోలీస్ సిబ్బంది సత్తిరెడ్డి, అశోక్, నిహాల్, రాజ్ కుమార్, ఎక్సైజ్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు



## పెంటారెడ్డికి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.13)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల రాఘవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి పెంటారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి జంగారెడ్డి,ఆల్వా మోహన్ రెడ్డి,పిట్టల అశోక్,ఒంటిమిది అశోక్,బుయ్య కిషోర్ గౌడ్,జక్కి నరసింహ,శివగోని రంగయ్య,రాఘవపురం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన చింతల సుదర్శన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.13) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి.వారి కుటుంబానికి రూ.5000/- వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నగల్ల అశోక్,చిన్నగల్ల శంకర్,కాడిగల్ల బాబు,కాడిగల్ల సురేష్ పాల్గొన్నారు.



## మేడారంలో సమ్మక్క సారలమ్మలకు మంత్రి సీతక్క, ఆత్రం సుగుణక్క పూజలు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13

ఉట్నూర్: ములుగు జిల్లాలోని మేడారంలో సమ్మక్క,సారక్క మినీ జాతర రెండవ రోజు ఘనంగా కొనసాగుతుంది.గురువారం ఉదయం మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క వనదేవతల గద్దెల వద్దకు వెళ్లి ఆదివాసీ సాంప్రదయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసీల ఆరాధ్య దైవం సమ్మక్క సారాలమ్మను మంత్రి సీతక్క, ములుగు డీసీసీ అధ్యక్షుడు అశోక్ లతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా ఉందని, పాడి పంటలు సమృద్ధిగా పండి,ప్రజలంతా సుఖసంతోషాలుగా ఉండాలని ప్రార్థించినట్లు సుగుణక్క పేర్కొన్నారు. సమ్మక్క సారక్క పెద్ద జాతరకు ప్రతిసారి వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని,మినీ జాతరకు మాత్రం ఇదే మొదటిసారి వచ్చానని తెలిపారు.మినీ జాతర కూడా పెద్ద జాతరను తలపించేలా ఉందని, భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటిస్తూ వనదేవతలను దర్శించుకుని తిరుగు ప్రయాణం కావాలని సూచించారు.

## సత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15న సాదరణ సెలవుగా ప్రకటించాలి.

### ప్రభుత్వానికి గోర్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ విజ్ఞప్తి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి13

మహబూబాబాద్ జిల్లాలోగోర్ బంజారాల ఆరాధ్య దైవం అఖండ భారతీయ సాంఘిక సంస్కర్త సమానత్వం కోసం 365 రాజ్యాల రాజులతో కొట్లాడిన మహా యోధుడు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మహా నాయకుడు, భవిష్యత్ కాల వాణి మహాజ్ఞాని, సుమారుగా 25 కోట్ల గోర్ బంజారాల, ఆరాధ్య దైవం సత్ గరు సేవాలాల్ మహారాజ్ 286వ జన్మదినం సందర్భంగా 150 కోట్ల భారతీయులకు శుభాకాంక్షలు తెలుపుతూ, గత ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం, 119 నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, 33 జిల్లా కలెక్టర్ల చే ఈ ప్రభుత్వ సీఎం కి, విన్నవించుకుంటూనే ఉన్నాం, మార్పు కావాలని, మార్పు జరుగుతుందని, నమ్ముతున్నాము, ఈ ప్రభుత్వమైనా సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సాదరణ సెలవు దినంగా ప్రకటించాలి. ప్రకటించని ఎడల రాష్ట్రం మొత్తం తప్పనిసరిగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని, దీనికి బాధ్యులు రాష్ట్ర ప్రభుత్వమేనని హెచ్చరించారు. తెలంగాణలో 14 నుంచి 20 లక్షల జనాభా కలిగి ఉన్న రాష్ట్రానికి గోర్ బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నా తప్పనిసరిగా సాధన సెలవు ప్రకటించాలని, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ కోరారు, వారితోపాటు గోర్ సేన నాయకులు, గుగులోత్ రమేష్ నాయక్, భూక్య బాబురావు నాయక్, అజ్మీర నవీన్ నాయక్, సాగర్ నాయక్, యువరాజ్ నాయక్, మోతిలాల్ నాయక్, రాజ్ కుమార్, నాయక్ శివకుమార్, జాదవ్, తదితర కార్యకర్తలు కోరారు.



## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి చేరికలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.13)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల చిన్నరావులపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వడకల శివ గౌడ్,రాందాస్,బాలరాం,బీబీనగర్ కు చెందిన కాసుల మహేష్ గౌడ్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రచమల్ల శ్రీనివాస్,మాజీ రైతు బంధు అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,గూదె శ్రీశైలం,సోమవారం శంకర్,ప్రభాకర్,జంగయ్య,శివుడు,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన ఘట్కేసర్ బిఆర్ఎస్ నాయకులు

**గ్రీన్ ఛాలెంజ్ ను ప్రతి ఒక్కరు స్వీకరించి ప్రతి ఒక్కరు మూడు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలి**

**ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.13)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫిబ్రవరి.17న పుట్టినరోజు సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు గ్రీన్ చాలెంజ్ అధినేత జోగునపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ




ముందుగా అడ్వాన్స్ గా మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత బంగారు తెలంగాణ సాధన కర్త కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .భారతదేశవ్యాప్తంగా సంతోష్ గారు చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్ ను ప్రతి ఒక్కరు స్వీకరించి ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.దేశ రాజధానిలో పర్యావరణం కాలుష్యం అవుతుందని మనందరికీ తెలుసు అటువంటి పరిస్థితి మనకు రాకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వారు అన్నారు.జోగులపల్లి సంతోష్ ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి,బండారి ఆంజనేయులు గౌడ్,మాజీ ఎంపీటీసీ చిలుకూరి గోపాల్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మైనార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్,దేవరకొండ రాజా చారి,బిజిలి సదానంద్,ఎండి.నజీర్,అబ్బగోని నాగరాజు గౌడ్,బానుక నవీన్,లక్ష్మయ్య,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎండి.సిరాజ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సమావేశం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 13మహబూబాబాద్ లోని బైపాస్ దగ్గర ఒక ప్రైవేట్ స్థలంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమకారులందరూ తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతూ, ప్రస్తుత ప్రభుత్వం" తెలంగాణ ఉద్యమకారులకు 100 రోజులలో 250చదరపు గజముల ఇంటి స్థలం ఇస్తామని తన మేనిఫెస్టో"లో పొందుపరచడం జరిగింది. గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు న్యాయం జరగలేదు" కాబట్టి,తెలంగాణలో ఉద్యమకారులు అందరు దాదాపుగా ఈ" మ్యానిఫెస్టోని నమ్మి" కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది. 100 రోజులు కాస్త, 400 రోజులు దాటిపోయాయి.ఇప్పటివరకు ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదు, ప్రయత్నం లేదు. మరో విషయం ఏమంటే "ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాలువేల,లక్షల కోట్ల" ఖర్చుతో కూడుకున్నవి. కానీ," ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వడానికి ఎలాంటి ఖర్చు ఉండదు". రెవెన్యూ శాఖ కొంచెం శ్రమ తీసుకొని, ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి స్థలమిస్తే సరిపోతుంది. ఇలా చేయడానికి "ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా అదనపు ఖర్చు ఉండదు." అయినప్పటికీ," ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై ఉద్యమకారులు గా నెలాళ్ళుగా ఎదురుచూస్తున్నారు. అయినా, నిరాశ కలుగుతుంది. ప్రభుత్వం ఏర్పాటు కాగానే "ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇచ్చి, న్యాయం చేస్తామంటూ ఉద్యమకారులపైపోలీస్ స్టేషన్లో



కేసుల వివరాలు సేకరిస్తాం" అంటూ ఏడాది క్రితం " ఉద్యమకారులలో ఆశలు రేకెత్తించి,"ఇప్పుడు మౌనంవహిస్తోంది.ఈ విషయమై,250 చదరపు గజముల స్థలము విషయమై, ఉద్యమకారులకు 250 చదరపు గజముల స్థలం సాధించుటకు జరిగిన సమావేశంలో ఉద్యమకారులంతా ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికలకంటే ముందే ఈ 250 చదరపు గజముల స్థలంకై ఉద్యమించాలని, స్థలం సాధించాలని, ఉద్యమకారులంతా ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులుఅహ్మద్ ఖాన్,పుచ్చకాయల రామకృష్ణ, దార్ల శివరాజ్, నీలేష్ రాయ్,నదీమ్ ఖాన్, ఎస్కే ఖయ్యూం, చెక్కల అశోక్, అంబాల కుమార్ ,గంగుల శ్రీనివాస్ తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 13

మహబూబాద్ మండలం బోడగుట్ట తండా గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని ఈ నెల 20వ తారీకున చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని అలాగే రైతులకు ఇచ్చినటువంటి రెండు లక్షల రూపాయల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఎకరాకి 15 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామాలలోని పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని అలాగే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు



కులీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య పార్టీ నాయకులు ఎస్కే బాబన్న పులిగిల్ల బాలమల్లు ఎస్కే మహమూద్ మల్లేశం నరాల గట్టుమల్లు శ్రీశైలం లింగమూర్తి పులిగిల్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి



జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి13:

ఉమ్మడి మెదక్-నిజామాబాద్- అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాహు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామా నా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడ తానని పేర్కొన్నారు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రు లంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యో గులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తు న్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని పేర్కొన్నారు. ఒక్క ఏడాదిలో ఏ రాష్ట్రంలోనూ ఇలా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవు అని తెలిపారు. కమిట్మెంట్ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించేందుకు పట్టభద్రులు కంకణబద్ధులై ఉన్నారని సాహు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని సాహు సూచించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 ఫిబ్రవరి

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల జమ్మికుంట (టౌన్) పరిధిలో గురువారం రోజున ఉదయం 6:30 గంటలకి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జమ్మికుంట వరంగంటి రవి తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తూ ఉండగా కోరపల్లి రోడ్డు దగ్గరలో ఉన్న అగ్రికల్చర్ మార్కెట్ దగ్గరికి చేరుకునేసరికి కుక్కల మహేష్ తండ్రి రాజయ్య వయసు 27 కులము యాదవ్ గ్రామం విలాసాగర్ అను అతడు ట్రాక్టర్ నెంబర్ TS 02_UC_7856 అను అతను ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను లోడ్ చేసుకొని తీసుకొని వెళ్తుండగా ఆపి పర్మిషన్ లెటర్ మరియు ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడని విచారణలో తేలగా అతనిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట టౌన్ సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.



## మామిడి తోటల పరిశీలన:

జన సముద్రం న్యూస్, భీమారం ఫిబ్రవరి 13: భీమారం మండలంలోని కాజిపల్లి గ్రామంలో గల మామిడి తోటలను భీమారం మండల వ్యవసాయ అధికారి సుధాకర్ గురువారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు, మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రైతులతో మాట్లాడుతూ మామిడి తోటలలో తేనె మంచు పురుగు అంత్రకొన్స్ ఆకుమచ్చ తెగులు గుర్తించడం జరిగిందని దీని నివారణకు లాండా సైహ లోత్రిన్ 300 మిల్లీలీటర్లుంకార్బన్డిజంంమంకో జేబ్ 400 గ్రాములు కలిపి ఎకరానికి పిచికారి చేయడం ద్వారా తెగులు ఉధృతిని నివారించవచ్చునని రైతులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు



## వీరభద్ర టైల్స్ ప్రారంభించిన మానకోట శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13

మహబూబాబాద్ పట్టణం నర్సంపేట బైపాస్ రోడ్డు,హీరో షోరూం ఎదురుగా వీరభద్ర టైల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసన సభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, జిల్లా యూత్ నాయకులు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు,పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం14, ఫిబ్రవరి,2025

# సరోజిని నాయుడు ఇంగ్లీష్ డే సెలబ్రేషన్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 13) జనసముద్రం న్యూస్ నాగారం (జెడ్.పి.హెచ్.ఎస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరోజిని నాయుడు జయంతి సందర్భంగా ఇంగ్లీష్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించినప్రధానోపాధ్యాయులుపిసి రాములు, ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ,పాటల పోటీలనుఆంగ్లభాషోపాధ్యాయులురాజ్యలక్ష్మి,శ్రీదేవి,ఏ.సంధ్యారాణి,బి.సంధ్యారాణి లు నిర్వహించారు. ఇంగ్లీష్ ఉపన్యాసాలు,డ్యాన్స్ లతో సందడిగా కార్యక్రమం జరిగింది. సరోజినీనాయుడుఇంగ్లీష్కవయిత్రి,స్వాతంత్రోద్యమ ఉద్యమంలో పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఆమె లాగా ఇంగ్లీషులో పట్టు సాధించాలని ఉపాధ్యాయులు ఉద్బోధించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్ కుమార్, పాండురంగారెడ్డి,రఘు,అజీజ్అహ్మద్,వందన,వరమ్మ,నాయక్,సుమతి,సరిత,పద్మ,కమల,గాయత్రి,సంజయ్ రాణి, రమాసత్యశ్రీ,వాలంటీర్స్స్వప్న,శ్రీ విద్య,అల్కా పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ భువనగిరి మండల చైర్మన్ చైర్మన్గా బిచ్చల మైసయ్య గారిని నియమామకం



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి – భువనగిరి మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ మండల చైర్మన్ గా హనుమ పురానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ దళిత సీనియర్ నాయకుడు బిచ్చల మైసయ్య గారిని భువనగిరి మండల చైర్మన్ గా ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య గారి చేతుల మీదుగా నియమాపక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్గొండ ఉమ్మడి జిల్లా జేఏసీ చైర్మన్ డప్పు వీరస్వామి అడ్వకేట్ మరియు జేఏసీ నాయకులు గోనూరు వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షుడు ఏనుగు ధర్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం శ్రీనివాస్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు ఈ నియమాపక పత్రాన అందుకున్న బిచ్చల మైసయ్య మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ బాలయ్య గారి చేతుల మీదుగా నా యొక్క నియమాపక పత్రాన్ని అందుకోవడం ఒక అదృష్టంగా భావిస్తూ ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణన చేపట్టి అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ వన్ మెన్ జ్యుడీషియల్ కమిటీ ఏర్పాటు చేసి అతి కొద్ది సమయంలోనే ఏ బి సి వర్గీకరణ చేసి అసెంబ్లీలో బిల్లు పెట్టడం జరిగింది మరియు భువనగిరి భువనగిరి శాసనసభులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాదిగల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయుచున్నందున మా జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా భువనగిరి మండల చైర్మన్ గా నన్ను నియమించినందుకు బాధ్యతగా మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామస్థాయిలోని మాదిగ యువకులను చైతన్య పరుస్తూ గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నానని తెలియజేయడం జరిగింది అదేవిధంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నందున ఐఏఎస్ ఐపీఎస్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను అని మైసయ్య గారు కోరారు ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మామిడి సుదర్శన్ గారికి మరియు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# పెన్షన్ ఇప్పించండి మహాప్రభూ ... అనే వార్త కథనానికి స్పందించిన

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**
**- జై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిమిరియాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి 25000 ఆర్థిక సహాయం**



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం పెన్షన్ ఇప్పించండి మహాప్రభు అనే వార్త కథనానికి స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన సూచన మేరకు జై చారిటబుల్ చైర్మన్ చిమిర్యాల యాల మాజీ సర్పంచ్,దోనూరు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపురం మండలం పరిధిలోని సాయిగోని భావి గ్రామానికి చెందిన కొలను యాదిరెడ్డి ప్రమాదంలో కాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబానికి 25000/–ఇరవై అయిదు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అలాగే పెన్షన్ నీ కూడా త్వరలో వచ్చేటట్టు చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామస్వామి,శివానంద రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకుడు మన్నే నరసింహారెడ్డి,ఏనుగు జంగారెడ్డి,సయ్యద్ బాషా,తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ లింగమంతుల స్వామి జాతరలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కేసముద్రం లో యాదవుల కులదైవమైన శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్

ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టిపిసిసి ఓబిసి వైస్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ సంకేపెల్లి నారాయణ రెడ్డి,చిలువేరు సమ్మయ్య గౌడ్,కనుకుల రాంబాబు,కటం రామ్ రెడ్డి, మాసాడి శ్రీనివాస్, చిట్ల రవి, చిట్ల సంపత్,యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# మహిళలను గౌరవించడం మన భారతీయ సాంప్రదాయం"సీనియర్ సివిల్ జడ్జి, సురేష్






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13
మహబూబాబాద్ జిల్లా మహిళలను గౌరవించడం మన భారతీయ సాంప్రదాయం మహిళ అన్ని రంగాల్లో ముందున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని దాంతోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఈరోజు జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కోర్టులో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ అయిన సురేష్ అన్నారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కోర్టులో అందరికంటే సీనియర్ ఉద్యోగి అయినా శైలజ సీనియర్ సూపరింటెండెంట్ గారిని సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, వెంకటరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్, ఈ కార్యక్రానికి టీఎస్ సీపీఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మూబిన్ అహ్మద్ అధ్యక్షత వహించగా,జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం సభ్యులు శివ, పీకే స్వరూప, నిరీక్షణ, ఝాన్సీ, స్వాతి, రుచిత, సీనియర్ సూపరింటెండెంట్ సంతోషకుమార్, డోలి అనిల్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# టెస్సా నూతన కార్యవర్గం ఎన్నిక..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13
మహబూబాబాద్ జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగాల కార్యవర్గం అధ్వర్యంలో టెస్సా మహబూబాబాద్ ఎన్నికలు జరిగాయి. అర్ధ గణంక శాఖ నూతన జిల్లా అధ్యక్షులుగాసుమలత,కార్యదర్శిగా. శేఖర్, కోశాధికారిగా,భాగ్యశ్రీ,కార్యవర్గసభ్యులు. వేణు. జగన్ ఎన్నికయ్యారు. ఎన్నికలలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మహాబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ అర్ధ గణంక శాఖ ఉద్యోగుల సమస్యలన్ని రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించెందుకు టీఎన్జీవో యూనియన్ ఉద్యోగుల సంఘం ఎపుడు అండగా ఉంటుందని పెర్కొన్నారు.

ఈ కార్యక్రమములో జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారిగా రోహిత్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి పి సుబ్బారావు మరియు గణాంక అధికారి ఎస్ విజయలక్ష్మి డివైఎస్ఓ కృష్ణరావు మరియు డివైఎస్ఓ లూ మరియు ఎంపీఎస్ఓ లూ పాల్గొన్నారు.

# మాధవాపురం ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష దినోత్సవ సంబరాలు




మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13
మహబూబాబాద్ జిల్లాలో ఫిబ్రవరి 13 న సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ మాధవాపురం పాఠశాలలో ఆంగ్లభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ మరియు ఉపాధ్యాయ బృందం జ్యోతి ప్రజ్వలన చేసి, సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని మొట్ట మొదటి సారి గా ఆంగ్ల భాషా దినోత్సవం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. శ్రీమతి సరోజినీ నాయుడు గారు ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధురాలు, రచయిత్రి, కవి అని తనకు భారత గాన కోకిల అనే బిరుదు కూడా వచ్చిందని తాను ఆంగ్లం భాషలో మధురమైన రచనలు చేశారని విద్యార్థులు కూడా శ్రీమతి సరోజినీ నాయుడు గారిని ఆదర్శంగా తీసుకొని ఆంగ్ల భాషలో పట్టు సాధించాలి అని ప్రోత్సహించారు. ఆంగ్ల భాష ప్రావీణ్యతతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చని, ఉన్నత విద్యా , ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని సూచించారు.

పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు, కాపరబోయిన సుజాత గారు విద్యార్థులచే ఆంగ్ల భాషకు సంబంధించిన స్కిట్స్ మరియు ఆక్టివిటీస్ నిర్వహింప చేశారు. విద్యార్థులు భాష పై ఎంతో మక్కువ చూపుతూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య, పరమాత్మ చారి, బాబురెడ్డి , సౌభాగ్య మరియు హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి**
**-కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**
**-ప్రతి పక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి**
**-ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**






ఖానాపూర్ నియోజకవర్గం,
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13, ఇంద్రవెల్లి :
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చినఅభ్యర్థినిభారీమెజారిటీతోగెలిపించుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని రాంనగర్ కాలనిలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న తప్పుడుప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అవినీతి పాలనను ఎండగట్టాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు, గ్రామస్తులు, పట్టుబద్రులు, తదితరులు పాల్గొన్నారు.


# ఈ లాయర్ పత్తి నరేష్ ఘరానా మోసకారి.

# లాయర్ మోసం పై హైకోర్టు బార్ అసోసియేషన్ లో ఫిర్యాదు కు సై.









1

THE BAR COUNCIL OF THE STATE OF TELANGANA
AT::HYDERABAD
S.R.NO. OF
C.C.NO.

Between:
Ram Padma W/o Ram Rajaiah,
Aged about 44 years, Occ: Housewife,
R/o H. No. 1-148, Near Pochamma Temple,
Tekurthi Village, Ellandakunta Mandal,
Karimnagar District, Telangana-505475.
Cell No.9618297483 / 7815922206
......Complainant

AND

Sri. Patti Naresh, Advocate Enrolment No.TS/2200/2023
R/o H. No. 1-6, Jameelpet (v),
Bibinagar, (m), Yadadri Bhongir,
Telangana-508126.
Cell No.9553458827.
...... Respondent

PETITION FILED UNDER SEC 35 OF THE ADVOCATES ACT 1961

The complainant above named begs to state that in respect of the cheating, not work, not responding and amount not refund towards RTI Writ Petition purpose. The complainant pray, that take the necessary action as per law.

1. Ram Padma W/o Ram Rajaiah, Aged about 44 years, Occ: Housewife, R/o Tekurthi Village, Ellandakunta Mandal, Karimnagar District, Telangana. Cell No.9618297483 / 7815922206. Temporarily come down to Hyderabad., Do here by solemnly affirm and state on as follows.

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
తెలంగాణ హైకోర్టు లో రిట్ పిటిషన్ వేస్తానంటూ డబ్బులు దండుకొని రిట్ పిటిషన్ వేయకుండా సంవత్సరము కాలం మోసం చేసిన లాయర్ పత్తి నరేష్ పై హైకోర్టు బార్ అసోసియేషన్ దాకా వెళ్లడం జరిగిందని రాష్ట్ర సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం. పద్మ మాట్లాడుతూ ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. తీసుకున్న డబ్బులు ఇప్పించాలని హైకోర్టు బార్ అసోసియేషన్ ను సంప్రదించడం జరిగింది.

మోసం చేసిన లాయర్ పత్తి నరేష్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

యాద్రాద్రి భువనగిరి జిల్లా కు చెందిన ఇతడు చాలా మోసపూరితమైన వ్యక్తి. మోసం విషయమై హైకోర్టు బార్ అసోసియేషన్ దాకా వెళ్లే పరిస్థితి ఏర్పడింది. టి.యస్/2200/2023 హైకోర్టు బార్ అసోసియేషన్ నుండి తొలగించాలని రాం. పద్మ "డిమాండ్" చేశారు. నా లాగా మరొకరు మోస పోవద్దని, నా లాంటి పరిస్థితి మరొకరికి రావద్దని హితవు పలికారు.

సమాజం లో ఇలాంటి మోసం చేసే లాయర్ పత్తి నరేష్ లాంటి వారు ఉంటారని గ్రహించాలి.

తీసుకున్న డబ్బులు ఇచ్చేంతవరకు ఎంత దూరమైన వెళ్లేందుకు తాను సిద్ధముగా ఉన్నానని ఈ సందర్భంగా రాం. పద్మ తెలిపారు.

# ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించని పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ అధికారులు

## స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్ : ఫిబ్రవరి 13
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కొడపత్రి శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ టిఎస్ 22 టి 0545 అను నెంబర్ గల ఆటోను రాఘవపూర్ నుంచి పెద్దపల్లికి పెద్దపల్లి నుంచి రాఘవపూర్ కు స్కూల్ పిల్లలను , ప్రయాణికులను చేరవేస్తూ ఆటో నడుపుతున్నాడు. కానీ ఆ ఆటో మధ్యలో చెక్క పట్టి పెట్టి డ్రైవర్ సీట్ కు ఇరువైపులా చెక్క పట్టిలు ఏర్పాటు చేసి స్కూల్ పిల్లలను తీసుకెళ్లే సమయంలో ఆటోలో 22 మంది స్కూల్ పిల్లలను కూర్చోపెట్టి తీసుకువెళ్తాడు. అలాగే ప్రయాణికులను తీసుకువెళ్లే సమయంలో 12 నుంచి 15 మందిని తీసుకువెళ్తాడు. ఇలా తాను నడిపే ఆటోలో పరిమితికి మించి స్కూల్ పిల్లలను , ప్రయాణికులను ఆటోలో ఎక్కించి నడుపుతున్నాడని రాఘవపూర్ గ్రామం నుంచి పెద్దపల్లి కి వెళ్ళే రాజీవ్ రహదారి అనేది జిల్లా కేంద్ర మార్గం ఉండటం వలన ఎక్కువ వాహనాల రాకపోకలు జరుగుతున్నాయని కొడపత్రి శ్రీనివాస్ అనే ఆటో డ్రైవర్ పరిమితి మించి ఆటోలో స్కూల్ పిల్లలను , ప్రయాణికులను రవాణా చేయడం వలన అనుకోకుండా రాజీవ్ రహదారిపై జరిగే ప్రమాదాలు వలన ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఇట్టి ఆటో డ్రైవర్ పై ఆటో పై విచారణ జరిపి వాహనాలు చట్టం నియమ నిబంధనల




ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ : 3 ఫిబ్రవరి 2025 సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

**నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న రవాణాశాఖ అధికారులు**

కానీ ఇట్టి ఫిర్యాదు పై 10 రోజులు గడిచిన పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ అధికారులు ఆటో డ్రైవర్ పై ఆటో పై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ ఒక బైక్ నడిపే వ్యక్తి హెల్మెట్ లేకుండ ప్రయాణిస్తే ట్రాఫిక్ అధికారులు ఫోటో తీసి ఫైన్ వేస్తారు. మళ్లీ అదే బైక్ నడిపి వ్యక్తి 2వ సారి హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ట్రాఫిక్ అధికారులు మళ్లీ ఫోటో తీసి ఫైన్ వేస్తారు. ఒకసారి ఫైన్ వేశానని మళ్లీ ఫైన్ వేయకుండా ఉండరు కదా ? మళ్లీ ఫైన్ వేస్తారు కదా ? నో పార్కింగ్ స్థలంలో ఒక వాహనాన్ని పార్క్ చేస్తే ట్రాఫిక్ వాళ్ళు ఫైన్ వేస్తారు. మళ్లీ అదే వాహనాన్ని 2వ సారి అదే స్థలంలో మళ్లీ పార్కు చేస్తే ఫైన్ వేయకుండా ఉంటారా? మళ్లీ ఫైన్ వేస్తారు కదా? ఇక్కడ రెండు ఉదాహరణలలో నియమ నిబంధనలు పాటించని వాహనదారులపైఅధికారులుసొంతంగామినహాయింపులు ఇస్తారా? ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తారా? అధికారులు సొంతంగా నిర్ణయాలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తారా? ఫిర్యాదు పై స్పందించరా ? అంటూ బొబ్బిలి సత్యనారాయణ ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు పై నిర్లక్ష్యం వహించడంపై అధికారులు ఆటో డ్రైవర్ పై ఆటో పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల విజ్ఞతకే వదిలేస్తున్నాని తెలిపారు.

**ప్రజావాణి ఫిర్యాదు పై చర్యలు చేపట్టని రవాణా శాఖ అధికారులపై కలెక్టర్ విచారణ చేపట్టాలి**

పరిమితికి మించి ప్రయాణికులను స్కూల్ పిల్లలను రవాణా చేస్తున్న ఆటో పై , ఆటో డ్రైవర్ పై ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు పై ఎలాంటి చర్యలు చేపట్టని రవాణా శాఖ అధికారులపై విచారణ చేపట్టాలని మరొక పిటిషన్ ను కలెక్టర్ కు ఇస్తానని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# కన్నుల పండుగగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 13

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక తాళ్లగుమ్మూరు లో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి 29వ బ్రహ్మోత్సవాల లోభాగంగా ఆలయంలో గురువారం ఉదయం 9 గంటలకు అంగరంగ వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను వేద పండితులిచే ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మొదటగా గణపతి పూజ ,నవగ్రహ పూజ నిర్వహించిన అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతమును దంపతులచే వేద పండితులు నిర్వహించారు, సత్యనారాయణ స్వామి వ్రతం యొక్క విశిష్టతను, సత్యనారాయణ స్వామి వ్రత కథలను భక్తులకు వేద పండితులు తెలియజేశారు .

అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులు అందజేశారు , బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద





వితరణ కార్యక్రమంను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు.సాయంత్రం నాలుగు గంటల నుంచి సత్యనారాయణ స్వామి వారు సతీ సమేతంగా ఊరేగింపు కార్యక్రమం భక్తుల కోలాహలంల మధ్య కన్నుల పండుగ జరుగుతుంది ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఇలాంటి దైవ కార్యములలో పాల్గొనడం మా అదృష్టం పూర్వజన్మ సుప్రభాతంగా భావిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పందాల నవీన్ కుమార్ గౌడ్ వివాహానికి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ మాజీఎమ్మెల్యే నాయకులు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

నాగోల్ కల్యాణ లక్ష్మి గార్డెన్స్ లో పందాల నవీన్ కుమార్ గౌడ్ గారి కుమారుని వివాహానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ బుడిద బిక్షమయ్య గౌడ్ గ మాజీ ఎంపీపీ శ్రీ సుధీర్ మండల్ పార్టీ అధ్యక్షులు శ్రీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంటారెడ్డి దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.13)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామానికి చెందిన దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి దొంతిరెడ్డి పెంటారెడ్డి దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు గోలి పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు రాఘవపురం మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి బండారు అగమయ్య గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి,రాఘవపురం మాజీ సర్పంచ్ రక్తాన్ని కృష్ణ, ఎండి.మోయిన్,భాస్కర్ రెడ్డి,రాఘవపురం ఉపసర్పంచ్ చంద్రయ్య,సత్తి రెడ్డి ,శ్రీకాంత్,యాదగిరి,అశోక్ గౌడ్,



పాండు,రవి గౌడ్,సంతోష్ గౌడ్,మల్లేష్ పాల్గొన్నారు.

# నపిక్న్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పిఓ



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13

ఉట్నూరు మండల కేంద్రంలోని నూతనంగా మంజూరైన నాపికన్ తయారీ పరిశ్రమ కేంద్రాన్ని గురువారం జిల్లా పాలనాధికారిఐటీడీఏపీవో కుష్బూ గుప్త ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తయారీ కేంద్రాన్ని సాదాసీదాగా కొనసాగించాలని పేర్కొన్నారు. వాటిని సరాసమైన ధరకు అమ్మాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న నిర్వహించే సేవాలాల్ మహారాజ్ జయంతికి బంజారా ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13

బంజారా గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాలు వివిధ గ్రామాల నుండి బంజారా ప్రజలు భారీ ఎత్తునతరలి రావాలని దివ్యశ్రీ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా చైర్మన్ ధరావత్ ప్రవీణ్ నాయక్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఒక్కరోజు సెలవు దినంగా ప్రకటిస్తూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురిస్తూ బంజారా సమాజ్ ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ నిర్వహణ కొరకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని తెలిపారు.

# డిండి ప్రభుత్వ ఆసుపత్రి,ఆర్పిఆర్పిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 13: డిండి :-

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం రాత్రి దాదాపు 8 గంటల సమయంలో అకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో ఆసుపత్రి సిబ్బంది ఒక్కరు కూడా లేక ఆసుపత్రి తాళం వేసి ఉండడం పట్ల తీవ్ర నిరాశ చెందారు.20 నిమిషాల తర్వాత ఆసుపత్రికి వాచ్ మెన్ రాగా,ఆసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ,వాచ్ మెన్ ను సర్వీస్ నుండి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు.పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ తోపాటుఇతర సిబ్బందికి మెమోలు జారీ చేయాలన్నారు.

అనంతరం స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల,కళాశాలను ఆకస్మికతనిఖీ చేశారు.

పాఠశాల పరిసరాలను,వంటగదిని,స్టోర్ రూమ్,తరగతి గదులను మరియు విద్యార్థులకు అందిస్తున్న భోజనానికి సంబంధించినవంట సరుకులను తనిఖీ చేశారు.

అనంతరం ఇంటర్మీడియట్,5, 6 క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థినీలతో ముఖాముఖిగా మాట్లాడారు.విద్యార్థుల విద్యాపరిజ్ఞానాన్నిప్రశ్నలు,జవాబుల ద్వారా పరీక్షించారు. విద్యార్థినీలుబాగాచదువుకోవాలని,సమయాన్ని వృధా చేయవద్దని,విద్యతోనే సమాజంలో మంచి స్థానాన్ని పొందవచ్చని సూచించారు.మంచి జవాబులు చెప్పిన విద్యార్థులతో పాటు తోటి విద్యార్థినులకు కలెక్టర్ చాక్లెట్లు పంపిణీ చేశారు.పాఠశాలలోని డ్రైనేజీ,సోలార్ లైట్ల సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే ప్రతిపాదనలను సమర్పించాలని పాఠశాల ప్రిన్సిపాల్ శిరీషను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

